# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 18 మే, 2026 | పేజీలు :06


## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి




## విద్యార్థుల విజయాలతోనే తెలంగాణ భవిష్యత్‌కు బలమైన బాట

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని పిలుపు

పదో తరగతి, ఇంటర్మీడియట్ టాపర్లను సన్మానిస్తూ ప్రశంసా పత్రాలు, క్యాష్ ప్రైజ్ లక్ష రూపాయల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే నాగరాజు,చైర్మన్ ఇనుగాల, కలెక్టర్ సత్య శారద



**ప్రజాపక్షం/హనుమకొండ :** తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా విద్యాశాఖ వరంగల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన "విద్యా విజయోత్సవాలు 2025–26" కార్యక్రమం ఘనంగా జరిగింది.
2025–26 విద్యా సంవత్సరానికి సంబంధించి జిల్లాలో పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థి విద్యార్థినీలను సన్మానిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపిఎస్ అధికారి కె.ఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి గారితో కలిసి విద్యార్థులను అభినందించి సత్కరించారు.తొలుత కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే నాగరాజుకు అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు.అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు శాలువాలు కప్పి అభినందన పత్రాలు, క్యాష్ ప్రైజులు అందజేశారు. అలాగే వరంగల్ కృష్ణకాలనీ ప్రభుత్వ పాఠశాలకు చెందిన ప్రతిభావంతుడైన విద్యార్థికి లక్ష రూపాయల చెక్కును అందజేసి ప్రోత్సహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కూడా నాణ్యమైన విద్య అందించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అనేక సంస్కరణలు చేపడుతోందని తెలిపారు. విద్యార్థుల విజయం వెనుక తల్లిదండ్రుల త్యాగం, ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అద్భుత ఫలితాలు సాధించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. పేద కుటుంబాలకు చెందిన పిల్లలు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవడం గర్వకారణమని అన్నారు.విద్య అనేది వ్యక్తిగత అభివృద్ధికే కాకుండా సమాజ ప్రగతికి కూడా మూలాధారమని, ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. భవిష్యత్‌లో డాక్టర్లు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, పరిపాలనా అధికారులు, ప్రజాసేవకులుగా ఎదిగి తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటాలని ఆకాంక్షించారు.అలాగే విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా మరింత మంది విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలలపై సమాజంలో విశ్వాసం మరింత బలపడుతుందని ఎమ్మెల్యే నాగరాజు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యా రాణి, డీఈవో రంగనాయుడు, డిపిఓ విజయలక్ష్మి విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** దేవరుప్పులలో, మండలంలోని కామారెడ్డి గూ డెంలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించి సమస్యలపై ఆరా తీశారు. గన్ని బ్యాగుల నిల్వలు, హమాలీల అందుబాటు, గోదాంల సామర్థ్యం, రవాణా పరంగా తీసుకున్న చర్య ల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల పనితీరుపై అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ పర్యవేక్షించాలన్నారు.




## జనగణన ప్రక్రియలో అందరూ భాగస్వాములు కావాలి



మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**ప్రజాపక్షం/మెదక్ :** జనగణన ప్రక్రియలో అందరూ భాస్వాములు కావాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ప్రజలకు పిలాపునిచ్చారు. ఆదివారం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ దంపతులు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో డిజిటల్ జనగణన కార్యక్రమంలో తమ వివరాలను నమోదు చేసుకుని ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం భారతదేశంలో జరుగుతున్న డిజిటల్ జనగణన కార్యక్రమంలో భాగంగా, ప్రతి పౌరుడి ప్రొవిజనల్ గైడ్‌లైన్స్ ప్రకారం తమ వివరాలను నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. జనగణన ప్రక్రియ చాలా ముఖ్యమైనదని, జనగణనలో భగస్వామ్యులు అయ్యే బాధ్యత ప్రతీ ఒక్కరికీ ఉందన్నారు.
జనాభా గణన, గృహ జబితా కార్యక్రమానికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని ప్రజలు తమ సమయాన్ని ఆదా చేసుకూంటూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయడానికి ఈ డేటా ఎంతో ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు.

## నారగాని రాజేష్‌కు అండగా ఉంటాం

### పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

ప్రజాపక్షం /నడికూడ : ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన బిఆర్ఎస్ పార్టీ నడికూడ గ్రామ సోషల్ మీడియా అధ్యక్షులు నారగని రాజేష్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని అధైర్యపడవద్దని రాజేష్‌కు భరోసా కల్పించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్ పార్టీ నడికూడ మండల ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి,సమన్వయ కమిటీ సభ్యులు,నందికొండ జయపాల్ రెడ్డి,సుధాటి వెంకటేశ్వరరావు,నడికూడ గ్రామ మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు దురిసెట్టి వెంకటేష్ ,బిఆర్ఎస్ గ్రామ నాయకులు శ్రీధర్ రావు, మోగిలి పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

ప్రజాపక్షం/పాలకుర్తి: గత నెల రోజులుగా మార్కెట్‌లో రైతులు మక్కలు, ధాన్యం పోసి ఇబ్బంది పడుతున్నారని ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని బిజెపి మండల శాఖ అధ్యక్షుడు రవి కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజులలో రుతు పవనాల కారణంగా వర్షాలు కురిసినట్లయితే పంట మొత్తం నాశనం అవుతుందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతుల ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్, సోమేశ్వర్, దేవరాజు, సంతోష్, చందు, శంకర్, కరుణాకర్, శ్రీ నివాస్, యాకయ్య, నాయకులు, పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళన కమిటీ ఎన్నిక

ప్రజాపక్షం/జఫర్‌గఢ్: మండలంలోని ఉప్పుగల్ గ్రామంలో హిందూ ధర్మ సమ్మేళనం నిర్వహించేందుకు ఘనపూర్, జఫర్‌గఢ్, చిల్పూర్ మండలాల ఇంచార్జి డా. అంబటి హేమంత్ రాజు, ప్రచారక్ ఎర్రం రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం హిందూ సమ్మేళన కమిటి ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షుడిగా కొదారి సాంబరాజు, అధ్యక్షుడిగా గద్దం రాజు గౌడ్, గౌరవ మహిళా అధ్యక్షురాలిగా కవిత రెడ్డి, గౌరవ ప్రధాన కార్యదర్శిగా యాట మధు, ప్రధాన కార్యదర్శిగా సత్య నారాయణరెడ్డి, పెద్దిరెడ్డి, నరేష్, రాజు, ఉపాధ్యక్షుడిగా రవిచారి, సాంబరాజు, అనిల్, కార్యదర్శులు, మహిళా కార్యదర్శులుగా, కోశాధికారిగా, గౌరవ సభ్యులు, గౌరవ సలహాదారులుగా వెంకట రెడ్డి, ప్రదీప్, మహేశ్వర్లు , శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఎన్నుకోవడం జరిగింది.

## కాకినాడ నుండి క్షేత్రానికి చేరుకోనున్న హంస వాహనం

ప్రజాపక్షం/కాళేశ్వరం:జయశంకర్ భూపాల పల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా త్రివేణి సంగమ తీరంలో నిర్వహించనున్న తెప్పోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ లోని కాకినాడలో తయారైన హంస వాహనం మంగళవారం సాయంత్రం వరకు కాళేశ్వరం చేరుకోనుంది.



## తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీని స్వాగతిస్తున్నాం

ప్రజాపక్షం/కేయూక్యాంపస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీని స్వాగతిస్తూ కాకతీయ విశ్వవిద్యాలయ విద్యార్థి ఉద్యమకారులు ఆదివారం కేయూ గెస్ట్ హౌస్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల గుర్తింపు, సంక్షేమం, రిజర్వేషన్ల తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఉద్యమకారుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా పూర్వ కెయు జెఎసి చైర్మన్ డాక్టర్ సాదు రాజేష్, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ వరంగల్ జిల్లా జెఏసి చైర్మన్ డాక్టర్ సయ్యద్ వలి ఉల్లా ఖాద్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను అధికారికంగా గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయడం అభినందనీయ నిర్ణయమన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో కాకతీయ విశ్వవిద్యాలయ విద్యార్థులు కీలక పాత్ర పోషించారని, గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఉద్యమాన్ని ముందుండి నడిపింది కేయూ జెఏసియేనని గుర్తు చేశారు. జార్ఖండ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమకారుల కు అమలు చేస్తున్న విధానాలను తెలంగాణలో కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అక్కడి విధంగా ఉద్యమకారులను ఏ, బి, సి, డి కేటగిరీలుగా విభజించి ప్రభుత్వ ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్లు, వయోపరిమితి సడలింపులు కల్పిస్తున్నారని, అదే తరహాలో తెలంగాణ ఉద్యమకారులకు కూడా ప్రత్యేక రిజర్వేషన్లు, వయస్సు రిలాక్సేషన్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్లుగా ఉద్యమకారులకు 250 గజాల స్థలం, ఇందిరమ్మ ఇల్లు, రూ.5 లక్షల భృతి,బీమా వంటి హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ చిర్ర రాజు, డాక్టర్ ఫిరోజ్ పాషా, డాక్టర్ మంద వీరస్వామి, డా. సూత్రపు అనిల్, జోరికా రమేష్, డాక్టర్ మెడారపు సుధాకర్, విద్యార్థి ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సమస్యల పరిష్కారంలో విద్యార్థులు

ప్రజాపక్షం/భూపాలపల్లి :నేటి సమాజంలో విద్యార్థులు కేవలం చదువుకునే వారే కాకుండా దేశ భవిష్యత్తును నిర్ణయించే శక్తులుగా సామాజిక మార్పుకు కీలక పాత్ర పోషిస్తున్నారని జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్ అని అన్నారు. జయశంకర్ భూపాల పల్లి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యా విజయోత్సవం వేడుకలు జిల్లా విద్యాశాఖ అధికారి యం.రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నేటి సమాజంలో విద్యార్థులు కేవలం చదువుకునే వారే కాకుండా దేశ భవిష్యత్తును నిర్ణయించే శక్తులుగా, సామాజిక మార్పుకు కీలక పాత్ర పోషిస్తున్నారు అని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు నైతిక విలువలను పెంపొందించుకుంటూ సామాజిక సమస్యల పరిష్కారంలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. నేటి సమాజంలో విద్యార్థులు కీలక పాత్రధారులుగా అభివృద్ధి చెందాలని దేశ నిర్మాణము, సామాజిక మార్పు బాధ్యత, నైతిక విలువలు పెంపొందించుకోవడం, సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యంలో కావడం, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని నూతన ఆవిష్కరణలు చేపట్టాలని వారు పిలుపునిచ్చారు. విద్యార్థులు తమ వ్యక్తిత్వాన్ని నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటూ సమాజ పురోగతికి బాటలు వేయడం నేడు చాలా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి లో అత్యధిక మార్కులు పొందిన ముగ్గురు విద్యార్థులకు మరియు ఇంటర్మీడియట్లో అత్యధిక మార్కులు పొందిన ఐదు గురు విద్యార్థులకు, క్రీడలలో అత్యధిక నైపుణ్యము ప్రదర్శించినటువంటి ముగ్గురు విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు నగదు ఒక్కొక్కరికి పదివేల రూపాయలతో సత్కరించారు. అలాగే ఉల్లాస్ కార్యక్రమం నందు నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చిన ముగ్గురు వాలంటీర్లను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి సామల రమేష్, క్వాలిటీ కోఆర్డినేటర్ పింగిళి విజయపాల్ రెడ్డి, ప్లానింగ్ కోఆర్డినేటర్ దుప్పటి రాజగోపాల్, జిసిడిఓ శైలజ అసిస్టెంట్ స్టాటిస్టికల్ కోఆర్డినేటర్ రామకృష్ణ, కుసుమ కృష్ణ మోహన్, చల్ల కిషన్ రెడ్డి, విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది శ్రీకాంత్, హేమలత, మహేందర్ రెడ్డి, మల్లికార్జున్, శారద, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగిసిన' ప్రజాపాలన— ప్రగతి ప్రణాళిక' వేడుకలు

ప్రజాపక్షం/ఏటూరునాగారం:తెలంగాణ ప్రభుత్వము మరియు కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ వారి ఆదేశాల మేరకు, ఏటూరునాగారంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గత ఏడు రోజులుగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు ఆదివారంతో ఘనంగా ముగిశాయి. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగిసిన (ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక వేడుకలు తెలంగాణ ప్రభుత్వము మరియు కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ వారి ఆదేశాల మేరకు, ఏటూరునాగారంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గత ఏడు రోజులుగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు ఆదివారంతో ఘనంగా ముగిశాయి. కళాశాల ప్రాంగణంలో జరిగిన ఈ ముగింపు వేడుకలు ఎంతో ఉత్సాహభరితంగా సాగాయి. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి, బహుమతులు సాధించిన కళాశాల విద్యార్థులను అధ్యాపక బృందం ఘనంగా సన్మానించింది. విజేతలైన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, వారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, కళాశాలకు మరిన్ని విజయాలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తమ అద్భుతమైన పాటలు మరియు నృత్యాలతో సభికులందరినీ ఎంతగానో ఉత్తేజపరిచారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా, సమాజ ప్రగతిలో విద్యార్థుల పాత్రను వివరిస్తూ గత వారం రోజులుగా వివిధ అవగాహన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించినట్లు కళాశాల వర్గాలు తెలిపాయి. ఈ ముగింపు వేడుకల్లో కళాశాల అధ్యాపకులు కల్చరల్ కమిటీ కన్వీనర్ కె.రమేష్, డా॥ పి.జ్యోతి, కనీస్ ఫాతిమా, పి.జీవవేణి, జి.రాజశేఖర్, ఎమ్.శ్రీధర్ మరియు విద్యార్థిని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కళాశాల ప్రాంగణంలో జరిగిన ఈ ముగింపు వేడుకలు ఎంతో ఉత్సాహభరితంగా సాగాయి. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి, బహుమతులు సాధించిన కళాశాల విద్యార్థులను అధ్యాపక బృందం ఘనంగా సన్మానించింది.విజేతలైన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, వారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, కళాశాలకు మరిన్ని విజయాలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తమ అద్భుతమైన పాటలు మరియు నృత్యాలతో సభికులందరినీ ఎంతగానో ఉత్తేజపరిచారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా, సమాజ ప్రగతిలో విద్యార్థుల పాత్రను వివరిస్తూ గత వారం రోజులుగా వివిధ అవగాహన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించినట్లు కళాశాల వర్గాలు తెలిపాయి. ఈ ముగింపు వేడుకల్లో కళాశాల అధ్యాపకులు కల్చరల్ కమిటీ కన్వీనర్ కె.రమేష్, డా॥ పి.జ్యోతి, కనీస్ ఫాతిమా, పి.జీవవేణి, జి.రాజశేఖర్, ఎమ్.శ్రీధర్ మరియు విద్యార్థిని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాకతీయ మెడికల్ కాలేజ్ వరంగల్‌కు 36 మంది దేహదాన హామీ

ప్రజాపక్షం/ఖిలా వరంగల్:వరంగల్ ఉమ్మడి జిల్లాలోని 36 మంది తమ కుటుంబ సభ్యుల సహకారంతో శరీర దానం చేపిస్తామని అంగీకారం తెలుపుతూ తమ దేహదాన హామీ పత్రాలను తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ ద్వారా కెఎంసి వరంగల్ ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్యకు, అనాటమి విభాగాధిపతి డాక్టర్ శశికాంతకు అందించారు. వారు 36 మంది అంగీకార శరీర దాతలను అభినందిస్తూ విల్ బాడీ డొనేషన్ సర్టిఫికేట్స్ అసోసియేషన్ సభ్యుల ద్వారా ఇచ్చారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్య మాట్లాడుతూ అంగీకార పత్రాలు ఇవ్వడం ద్వారా కుటుంబ సభ్యులు బంధుమిత్రులు అంగీకార దాతల కోరిక మేరకు మరణానంతరం దేహదానం తప్పక చేస్తారని నమ్మకం కుదురుతుంది. మరిన్ని వివరాల కోసం 8790548706, 949 0133650 సెల్ నెంబర్లను సంప్రదించాలిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు పద్మ, వరంగల్ జిల్లా అధ్యక్షులు కె మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు పి వేణు, అనాటమి సిబ్బంది ప్రేమ్ కుమార్, యాదగిరి, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

## 18 నుంచి యువజన వారోత్సవాలు

ప్రజాపక్షం/భూపాలపల్లి :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమములో భాగంగా జిల్లాలో ఈ నెల 18 నుంచి 23 వరకు యువజన వారోత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18న ఫిట్ అండ్ ఆక్టివ్ తెలంగాణ మారథాన్ అండ్ ఫిసికల్ లిటరసీ జిల్లా స్థాయి, ప్రతి మండల స్థాయి లో నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయి లో మారథాన్ హనుమాన్ టెంపుల్ నుండి అంబేద్కర్ స్టేడియం వరకు ఉదయం 7 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. అదే విధంగా నిర్వహించే వివిధ కార్యక్రమాలకు అధిక సంఖ్య లో క్రీడ కారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, యువతి యువకులు, పాల్గొనాలని కోరారు.

## సైబర్ నేరాలపై అవగాహనతో మోసాలకు చెక్: పసర ఎస్ఐ

ప్రజాపక్షం/గోవిందరావుపేట:సైబర్ నేరాలను ఎదుర్కోవడం చాలా సులభమని సరైన అవగాహన ఉంటే మోసగాళ్ల బారిన పడే అవకాశం ఉండదు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి తమ కుటుంబ సభ్యులు మరియు సన్నిహితులకు కూడా సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని పసర ఎస్ఐ తాజుద్దీన్ సూచించారు బ్యాంకు అధికారులు ఎప్పుడూ ఫోన్ ద్వారా ఓటిపి పిన్ సివివి వంటి వివరాలు అడగరు అని తెలియని లింకులపై క్లిక్ చేయడం ఏపికె ఫైల్స్ డౌన్‌లోడ్ చేయడం ప్రమాదకరం అని ఆన్‌లైన్ మోసాలు ఫేక్ లింకులు నకిలీ కాల్స్ వంటి వాటిపై జాగ్రత్తగా ఉండాలని తెలిపారు అనుమానాస్పద కాల్స్ సందేశాలకు స్పందించకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## మహిళా సమాఖ్య భవనానికి శంకుస్థాపన



ప్రజాపక్షం/గోవిందరావుపేట:మండలం లోని కర్లపల్లి గ్రామంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనలతో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవన పనులను యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చింత క్రాంతి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఈ సందర్భంగా చింత క్రాంతి మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు గ్రామంలో మహిళా సమాఖ్య భవనం నిర్మాణానికి సహకరించిన మంత్రి సీతక్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు ఈక అప్పయ్య సర్పంచ్ విజయ బాలరాజు ఉపసర్పంచ్ హుస్సేన్ నాయకులు సమ్మయ్య రాంబాబు ప్రవీణ్ మల్లేష్ మహిళలు గ్రామ ప్రజలు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే రోటరీక్లబ్ లక్ష్యం

### రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ రాంప్రసాద్

### 100 సైకిళ్లు, 60 కుట్టు మిషన్లు పంపిణీ

**ప్రజాపక్షం/ఏటూరునాగారం:**మహిళలు ఆర్థికంగా, సామాజికంగా మహిళా సాధికారతే తమ లక్ష్యమని రోటరీ క్లబ్ హనుమకొండ గవర్నర్ డాక్టర్ రాంప్రసాద్ అన్నారు. ఆదివారం మండల కేంద్రం లోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో రోటరీ క్లబ్ ఆద్వర్యంలో వంద మంది పేద విద్యార్థులకు సైకిళ్లు, 60 మంది మహిళలకు కుట్టు మిషిన్లను స్థానిక సర్పంచ్ కాకులమర్రి శ్రీలత, కాకులమర్రి లక్ష్మీనర్సింహరావు, ప్రదీప్‌రావు, ప్రవీణ్‌రావులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్బంగా రాంప్రసాద్ మాట్లాడుతూ కుట్టు మిషన్లను ఇవ్వడం వల్ల మహిళలు వాటితో బ్లౌజ్, డ్రెస్‌లు కుట్టి కుటుంబాన్ని ఆర్థిక అభివద్ధి చేస్తారనే నమ్మకంతో వారికి అందజేశామన్నారు. కుటుంబంలో మహిళా పొదుపు చేస్తే ఆ ఇల్లు ఎంతో అభివద్ధి చెందుతుందన్నారు. ఇక్కడ ఉన్న విద్యార్థులను, మహిళలను చూసి ఈ ప్రాంతానికి మరింత అభివృద్ధి కోసం సహకరించాలని అనిపిస్తోందన్నారు. అందు కోసమని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల కోసం నా సొంత ఖర్చులతో 25 కంప్యూటర్లను కొనుగోలు చేసి వారంలో అందజేస్తామన్నారు. ఇదేకాకు ండా మునుముందు మరింత సహకారం అందిస్తామన్నా రు.

**డ్రాపౌట్లు తగ్గించడానికే సైకిళ్లు పంపిణీ లక్ష్మీనర్సింహరావు**

రోటరీ క్లబ్‌లో సభ్యులమైన కాకులమర్రి ప్రదీప్‌రావు, ప్రవీణ్‌రావు కలిసి రోటరీ సభ్యులతో మాట్లాడి వంద సైకిళ్లను తమవంతు సహకారంతో విద్యార్థులకు అందజేసినట్లు రోటరీ క్లబ్ సభ్యుడు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహరావు అన్నారు. జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు వచ్చే విద్యార్థులకు దూర బారం వల్ల బడికి రావడం మానేశారని, ఆ విషయం నా దష్టికి రావడంతో రోటరీ క్లబ్ వాళ్లతో మాట్లాడి ఈ సైకిళ్లను వంద మంది విద్యార్థులకు అందించామన్నారు. చదువు అనేది ముఖ్యం కాబట్టి డ్రాపౌట్లను తగ్గించాలి అంటే వారికి సులభంగా స్కూల్‌కు వెళ్లే మార్గాన్ని చూడాలని ఈ సైకిళ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. ఇవే కాకుండా రాబోయే రోజుల్లో మరో వెయ్యి సైకిళ్లను కూడా అందిస్తామన ఆయన హామీ ఇచ్చారు. అనంతరం కంటి వైద్య నిపుణులు డాక్టర్ శరత్ మాట్లాడుతూ ఈ పాఠశాలకు వచ్చే విద్యార్థుల కోసం ఒక లక్ష రూపాయలతో కంప్యూటర్లను కొనుగోలు చేయించడంతోపాటు వారికి కావాల్సిన స్టడీ మెటీరియల్‌ను కూడా అందజేస్తామన్నారు. అంతేకాకుండా స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో శరత్ కంటి ఆస్పత్రిని కూడా ఇక్కడ ఏర్పాటు చేయిస్తామన్నారు. విద్యార్థుల చదువు నిరంతరం సాగేందుకు ఎలాంటి సహకారం కావాలి అన్న రోటరీ క్లబ్ ద్వారా చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు కల్యాణ్, లక్ష్మి, బాలకోటిరెడ్డి, శ్యామ్, ప్రభాకర్, నరేష్, జ్యోతిరెడ్డి, పుర ప్రముఖులు డాక్టర్ వరప్రసాద్, నూతి కష్ణ, కూనూరు అశోక్, తాడూరి రఘు, బోజారావు, ఉప సర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, వార్డు సభ్యులు చిన్ని, రాజు, కాళ్ల రామకష్ణ, తదితరులు పాల్గొన్నారు.




## ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

**ప్రజాపక్షం/తొర్రూరు :** వ్యవసాయ మార్కెట్‌లో ఉన్న మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉన్న వాటిని వెంటనే కొనుగోలు చేయాలని బిజెపిజిల్లా ఉపాధ్యక్షుడు పల్లె కుమార్ అన్నారు. బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఆదివారం తొర్రూరు బిజెపి అర్బన్ మండల అధ్యక్షులు పైండ్ల రాజేశ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు వ్యవసాయ మార్కెట్‌లో మొక్కజొన్న, ప్రక్కనే ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలించి ఇబ్బందులను అడిగ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె కుమార్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి విఫలమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు. రానున్న రోజుల్లో రుతుపవనాల కారణంగా వర్షాలు కురుస్తే ధాన్యం తడిసిపోతుందని వెంటనే సంబంధిత అధికారులు స్పందించి కొనుగోలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి, ఒబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలుపుల శంకర్, నడిగడ్డ సందీప్, జిల్లా నాయకులు మంగళపల్లి యాకయ్య, గంధం రాజు, నూకల నవీన్, తూర్పాటి సాయి ముకేశ్, గట్టు భరత్, శ్రీనివాసాచారి, తేజస్, వెంకటేశ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ రేట్లు పెంచడం దారుణం

### సీతక్క యువసేన జిల్లా అధ్యక్షుడు చెర్ప రవీందర్

**ప్రజాపక్షం/తాడ్వాయి:**కేంద్రంలోని మోదీ బిజెపి ప్రభుత్వం పెట్రోల్ డిజిల్ రేట్లు పెం చడం దారుణమని సీతక్క యువసేన జిల్లా అధ్యక్షుడు చెర్ప రవీందర్ అన్నారు. బిజెపి మోడీ ప్రభుత్వంలో దేశంలో సామాన్యుడు బతికే పరిస్థితి లేదని ధర్మం కోసం దేశం కోసం అని ఇంతలా రేట్లు పెంచి కార్పొరేట్ ఆయిల్ కంపెనీలకు అదాని అంబానీకి సంపద దోచిపెట్టడం కోసం మాత్రమే బిజెపి నరేంద్ర మోదీప్రభుత్వం పనిచేస్తుందని పెట్రోల్, డిజిల్ రేట్లు పెంచడంతో నిత్యావసర ధరలు పెరిగి ప్రజల జీవనం ప్రమాదంలో పడుతుందని ఆరోపించారు.



## కల్వల గ్రామంలో పరిమళిస్తున్న మానవత్వం

### మృతుడి కుటుంబానికి రూ.5.64 లక్షల ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/కేసముద్రం:**కేసముద్రం మండలంలోని కల్వల గ్రామానికి చెందిన కందిపాటి రాము ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడు రాముకు ఇద్దరు సంతానం ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. రాము మృతితో ఇంటికి మగతోడు లేకపోవడంతో ఆ కుటుంబానికి అండగా ఉండాలనే ఉద్ధేశ్యంతో గ్రామానికి చెందిన బొగ్గుల రాజేష్ తన మిత్ర బృందంతో కలిసి దాతల సహకారంతో సేకరించిన రూ.5.64 లక్షలలో రాము కుమారుడు పేరు మీద రూ.2 లక్షలు, కూతురు పేరు మీద రూ.2.50 లక్షలు, రాము తల్లి ఎల్లమ్మ పేరు మీద రూ.60వేలతో ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా చేసిన పిక్స్‌డ్ బాండ్ పేపర్లను ఆదివారం కల్వల గ్రామ పంచాయతి అవరణలో నిర్వహించిన సమావేశంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి, గ్రామ సర్పంచ్ వేల్పుల సుజాత రాంచంద్రయ్య తదితర నాయకుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హజరైన మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అన్న నానుడిని నిజం చేస్తున్న కల్వల గ్రామ యువతను ప్రత్యేకంగా అభినందించారు. ఇంతటి బృహత్తర కార్యక్రమానికి పూనుకున్న బొగ్గుల రాజేష్ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలన్నారు. బొగ్గుల రాజేష్‌తో పాటు దాతల నుండి ఆర్థిక సహాయం సేకరించడంలో సహకరించిన మార్గం విష్ణు, కందిపాటి రాజు, కందిపాటి శిరీష రవి, మూరగుండ్ల వెన్నెల, గడ్డం అశోక్, డొనికెని యుగేందర్, వేల్పుల యాకయ్య, అరెపు అనూప్, ఇసంపెల్లి ఉదయ్, పవన్ తదితరులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పెదగాని రవి, వార్డు సభ్యులు గంట బాలకృష్ణారెడ్డి, మూరగుండ్ల విజయ, కల్వల గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గండి శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్‌లు మూరగుండ్ల యాదగిరి, పెరుమాండ్ల ఎల్లాగౌడ్, మాజీ కాంగ్రెస్ గ్రామాధ్యక్షుడు బొగ్గుల నాగయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయుడు మోడెం నర్సయ్య, మాజీ బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు మోడెం రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు ఆకుల సుధాకర్, కొంతం శరత్ తదితరులు పాల్గొన్నారు.

## గద్దల నాగేందర్‌కు పిహెచ్‌డి డాక్టరేట్ ప్రదానం

**ప్రజాపక్షం/ములుగు:**ములుగు మండలం పత్తిపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ గద్దల నాగేందర్ వ్యవసాయ శాస్త్రంలోని అగ్రగామి విభాగంలో పిహెచ్‌డి పట్టా సాధించారు. ఆయన గద్దల లక్ష్మి, బిక్షపతి దంపతుల కుమారుడు సోదరి డాక్టర్ రమ్య సైతం కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో మెడికల్ విద్యారంగంలో ముందుకు సాగుతున్నారు. నాగేందర్ తన ప్రాథమిక విద్యను ములుగులోని సాధన పాఠశాలలో పూర్తి చేసి అనంతరం మామునూరులోని జవహర్ నవోదయ విద్యాలయంలో 10వ తరగతి వరకు విద్యను అభ్యసించారు. తర్వాత హన్మకొండలోని ఎస్ఆర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. అనంతరం ప్రొఫెసర్ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయంలో బిఎస్‌సి అగ్రికల్చర్ పూర్తి చేశారు. బిఎస్‌సి అనంతరం జెఆర్ఎఫ్ అర్హత సాధించి ఇందిరా గాంధీ కృషి విశ్వ విద్యాలయంలో ఎంఎస్‌సి అగ్రికల్చర్ విద్యను అభ్యసించారు. ఐకార్ నిర్వహించిన ఎస్ఆర్ఎఫ్ కోసం ద్వారా పిహెచ్‌డి ప్రవేశం పొంది, ఎస్ఆర్ఎఫ్ మెరిట్ స్కాలర్‌షిప్‌తో పరిశోధనలు కొనసాగించారు. ఎంఎస్‌సి విద్యా పరిశోధనలో గోధుమ పంటలో కలుపు మొక్కల నియంత్రణ పద్ధతులు పంట వృద్ధి, దిగుబడిపై చూపే ప్రభావాన్ని అధ్యయనం చేశారు. పిహెచ్‌డి పరిధోధనను అగ్రానమి విభాగానికి చెందిన డాక్టర్ జివి బంజారా ప్రొఫెసర్ ప్రధాన మార్గదర్శకుల పర్యవేక్షణలో నిర్వహించారు. అలాగే ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రైస్ రిసెర్చ్‌లో ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ ఆర్ మహేందర్ కుమార్ సహకారంతో పరిశోధనలు చేపట్టారు. డాక్టర్ గద్దల నాగేందర్ పరిశోధన ప్రధానంగా వరిసాగులో నీటి ఆదా, కార్మిక వ్యయం తగ్గింపు, సాగు ఖర్చుల నియంత్రణ, పర్యావరణ పరిరక్షణకు దోహదపడే ఆధునిక సాగు విధానాలపై కేంద్రీకృతమైంది. ఈ పరిశోధనలో మిషనైజ్డ్‌సీఆర్ఐ(ఎంఎస్‌ఆర్ఐ), డైరెక్ట్ సీడెడ్ రైస్(డిఎస్ఆర్) సాధారణ నాట్లు(ఎన్‌టిపి) పద్దతులను పోల్చి అధ్యయనం చేశారు. ముఖ్యంగా ఆరుతడి పద్ధతిగా పిలిచే ఆల్టర్నేట్ వెట్టింగ్ అండ్ డ్రైయింగ్(ఏడబ్ల్యూడి) విధానం ద్వారా వరి సాగులో నీటి వినియోగాన్ని తగ్గించవచ్చని పరిశోధనలో వెల్లడైంది. ఈ విధానంలో వరి పొలంలో ఎప్పుడూ నీరు నిల్వ ఉంచకుండా అవసరమైన సమయంలో మాత్రమే నీటిని అందించడం ద్వారా గణనీయమైన నీటి ఆదా సాధ్యమవుతుందని గుర్తించారు. డిఎస్ఆర్ డ్రమ్ సీడింగ్ పద్ధతి ద్వారా వ్యవసాయ కార్మికుల కొరత సమయంలో సైతం సకాలంలో విత్తడం సాధ్యమవుతుందని, సాగు ఖర్చు తగ్గుతుందని పరిశోధనలో తేలింది. ఈ పరిశోధన రైతులకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని, వ్యవసాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. డాక్టర్ గద్దల నాగేందర్‌కు పిహెచ్‌డి పట్టాను ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర గవర్నర్ రమేన్ దేకా, ఛత్తీస్‌ఘడ్ వ్యవసాయ శాఖ మంత్రి రామ్ విచార్ నేతమ్, ఇందిరాగాంధీ కృషి విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ గిరీష్ చందేల్, అగ్రికల్చరల్ ఎక్సటెన్షన్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎకే సింగ్ సమక్షంలో ఇటీవల ప్రధానం చేశారు. తన విజయానికి తల్లిదండ్రులు గద్దల లక్ష్మి బిక్షపతి చేసిన త్యాగాలు, కష్టం, ప్రోత్సహామే ప్రధాన కారణమని డాక్టర్ గద్దల నాగేందర్ భావోద్వేగంతో తెలిపారు. గురువులు, స్నేహితుల సహకారంతోనే ఈ విజయం సాధించానని ఆనందం వ్యక్తం చేశారు. తమ కుమారుడు ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలలు కని, ప్రతి అడుగులో అండగా నిలిచిన తల్లిదండ్రుల ప్రేమ, ఆశీస్సులు, సహకారమే తన విజయానికి బలమని పేర్కొన్నారు.

## పంపు ఆపరేటర్లు లేక తలెత్తిన నీటి సమస్య

**ప్రజాపక్షం/తొర్రూరు :** వేసవిలో పట్టణ ప్రజలకు సరైన సమయంలో మంచినీటిని అందించాల్సి ఉండగా పంపు ఆపరేటర్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పంపు ఆపరేటర్లు విధులు తెల్లవారు జామునుంచే మొదలు అవుతాయి. వేసవిలో మంచినీటిని అందించాలంటే పంపు ఆపరేటర్లు నిత్యం అందుబాటులో ఉండాల్సిందే. వేసవిలో ప్రజలకు మంచినీటి కష్టాలు తీరాలంటే పంపు ఆపరేటర్ల పాత్ర కీలకం. కానీ తొర్రూరు మున్సిపాలిటీలో అరకొర వేతనాలు అందుతుండటంతో పని ఒత్తిడి పెరగడంతో పంపు ఆపరేటర్లు గత కొంత కాలంలో విధులు నిర్వహించలేక ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల తమ వేతనాలు పెంచాలని పలు మార్లు మున్సిపల్ అధికారులను కోరినప్పటికీ స్పందించకపోవడంతో పంపు ఆపరేటర్లు మూకుమ్మడిగా ఫోన్‌లు స్విచ్ ఆఫ్ చేసి డుమ్మా కొట్టారు. దీంతో పట్టణంలో మంచినీటి సమస్య తీవ్రంగా మారింది. పలు కాలనీలకు మంచినీటి సరఫరా అందక పట్టణవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాలనీలకు సకాలంలో మంచినీటిని అందించాలని కాలనీల ప్రజలు కోరుతున్నారు.

## పెంచిన ధరలను వెంటనే తగ్గించాలి

**ప్రజాపక్షం/తొర్రూరు :** పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలనిసిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, ఎండి.యాకూబ్‌లు అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో సిపిఎం పార్టీ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని కోరుతూ ఆటోను తాళ్లతో కట్టి లాగుతూ నిరసన తెలిపారు. అనంతరం అశోక్, యాకూబ్‌లు మాట్లాడుతూ ఇప్పటికే ప్రజలు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ఇబ్బందులు పడుతుంటే గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం సామాన్యుని నడ్డి విరిచే విధంగా ఉందన్నారు. వెంటనే మోదీ ప్రభుత్వం స్పందించి పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని లేనిచో ప్రజలను కలుపుకొని ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వెంకటాచారి, సిపిఎం పట్టణ కార్యదర్శి జమ్ముల శ్రీను, మార్క సాంబయ్య, కొత్త వెంకట్‌రెడ్డి, క్రాంతికుమార్, సాయిలు, లెనిన్, వసంత, వరలక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/తొర్రూరు:** ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఇటీవల మహబూబాబాద్ జిల్లా డిఇఒగా బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణమూర్తిని ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కొరవి సుధాకరాచారి, టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ధరావత్ కిషన్ కోరారు. ఆదివారం డీఈఓను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలైన సీపీఎస్ రద్దు, పెండింగ్ బిల్లుల చెల్లింపు, సర్వీస్ రూల్స్ సాధన, నగదు రహిత వైద్య సేవలు, మోడల్ స్కూల్ టీచర్ల సర్వీస్ అంశాలు, కాంట్రాక్ట్ టీచర్ల వేతనాల చెల్లింపు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, జీరో వన్ జీరో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కారమయ్యేలా కృషి చేయాలని డీఈఓను కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## బొద్దుగొండ వద్ద కారు అదుపుతప్పి గేదెలపైకి దూసుకెళ్లిన ఘటన

రెండు గేదెలు మృతి, మూడు గేదెలకు తీవ్ర గాయాలు నష్టం

రూ. 3 లక్షలు



**ప్రజాపక్షం/గూడూరు:** అతివేగం మద్యం మత్తులో నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్ల జరిగిన ప్రమాదంలో రైతుకు చెందిన పాడి పశువులు రెండు పాడి గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. మరో మూడు గేదెలకు గామాలయ్యాయి. సమాచారం అందుకున్న గేదెల మజయాని వెంకటేశ్వర్లు ఘటనాస్థలానికి చేరుకోని గేదెల పరిస్థితిని చూసి కన్నీరు మున్నీరయ్యాడు. రైతుకు సుమారు రూ 3 లక్షల వరకు ఆర్థిక నష్టం వాటిల్లినట్లు గ్రామస్థులు పేర్కోన్నారు. ఆయనకు పాడి గేదెలే తమ కుటుంబానికి జీవనాధారమని ఆ వేదన వ్యక్తం చేశాడు. మహబూబాబాద్ నుంచి మేడారం వైపు వెళ్లున్న ఓకారు బొద్దుగొండ సమీపంలో దెబ్బతిన్న ప్రాతంంలో వేగంగా ప్రమాణిస్తూ అదుపుతప్పి రహదారి పక్కన ఉన్న గేదెల మందలోకి దూసుకెళ్లింది.ఈ ప్రమాదం శనివారం అర్థరాత్రి సమయంలో జరిగినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాద సమయంలో కారులో ఉన్న వ్యక్తులకు స్వల్ప గాయాలు కాగా స్తానికులు వెంటనే స్పందించి వారిని బయటకు తీసి సహాయక చర్యలు చేపట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకోని ఘటపపై విచారణ చేపట్టారు. ప్రభుత్వం తరపున నష్టపరిహారం అందించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. 365 జాతీయ రహదారి బొద్దుగోండ శివారు దెబ్బతిన్న ప్రాంతాల్లో తరుచు ప్రమాదాలు జరుగుతున్నాయని బోద్దుగోండ గ్రామస్తులతో పాటు గూడూరు మండల ప్రజలు తెలిపారు. దెబ్బతిన్న ప్రాంతాన్ని అధికారులు ప్రజాప్రతినిధులుకాంట్రాక్టుతో మాట్లాడి పనులు పూర్తి యేసే విధంగా చర్యలు చేపట్టాలనిఽ మండల ప్రజలు డిమాండ్ చేశారు. ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు రాత్రివేళల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## లారీల సమస్య తీర్చాలని అదనపు కలెక్టర్‌కు ఎమ్మెల్యే ఫోన్

**ప్రజాపక్షం/శివ్వంపేట :** రైతుల వరిధాన్యం తరలించేందుకు లారీల సమస్యను తీర్చాలని జిల్లా అదనపు కలెక్టర్‌కు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ఫోన్ చేసి మాట్లాడారు. ఆదివారం మండలంలోని చిన్నగొట్టి ముక్ల, చెన్నాపూర్ గ్రామాల వరికొనుగోలు కేంద్రాలను ఆమె పరిశీలించి రైతులతో మాట్లాడారు. లారీలు రావడం లేదని ఎమ్మెల్యేకు రైతులు చెప్పడంతో వెంటనే అదనపు కలెక్టర్‌కు ఫోన్ చేసి సమస్యను వివరించారు. కొనుగోలు కేంద్రాల్లో వరిధాన్యం కాంట వేయగానే ఆ రైతుకు ట్రక్‌షీట్ ఇచ్చి ధాన్యం అన్‌లోడ్ అయ్యేవరకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. రైతుల నుంచి క్వింటాలుకు కొనుగోలు కేంద్రం వద్ద రెండున్నర కిలోలు, ధాన్యం అన్‌లోడింగ్ దగ్గర రెండున్నర కిలోలు తీసుకోవడం రైతులను మోసం చేయడమేనని అన్నారు.



వెంటనే అధికారులను వాహనాల సమస్య తీర్చేందుకు ఫీల్డ్ విజిట్ చేసి రైతులకు అండగా నిలువాలని ఎమ్మెల్యే అదనపు కలెక్టర్‌ను కోరారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండలాద్యక్షులు రమణాగౌడ్, సర్పంచ్‌లు నారాయణ రావు, కొమురయ్య, అశోక్‌రెడ్డి, నాయకులు యాదాగౌడ్, కృష్ణారెడ్డి, బోళ్ల భిక్షపతి, బోళ్ల ఆంజనేయులు, పాపయ్యచారీ, పూల అర్జున్, రైతులు పాల్గొన్నారు.

## మాదిగలు ఎస్సీ వర్గీకరణ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎఆర్‌పిఎస్ జిల్లా ఇంచార్జీ మంద కుమార్ మాదిగ



**ప్రజపక్షం/సిద్దిపేట :** మాదిగలు ఎస్సీ వర్గీకరణ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని ఎఆర్‌పిఎస్ జిల్లా ఇం చార్జీ మంద కుమార్ మాదిగ అన్నా రు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రేస్ క్లబ్‌లో ఎమ్మార్పీఎస్ అనుబంధ సం ఘాల నాయకులతో జిల్లా కమిటీ స మావేశం నిర్వహించారు.సిద్దిపేట జి ల్లా అధ్యక్షుడు ముక్కపల్లి రాజు మాదిగ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అథితిగా జిల్లా ఇంచార్జీ మంద కుమార్ మాదిగ హజరై పాల్గొని మాట్లాడారు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మం ద కృష్ణ మాదిగ పిలుపు మేరకు గ్రామస్థాయిలో ఎమ్మారీఎస్‌ను మరింత బలోపేతం చేయాలని తెలిపారు.ఎస్సీ వర్గీకరణ ద్వారా లభించే అవకాశాలను అందిపుచ్చుకుందుకు మాదిగ సమాజంలో విద్యాఉద్యోగలపై విస్తృత అవగాహన కల్పించడం అత్యంత అవసరమని అన్నారు. రాబోయే జులై 7న జరిగే ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి మాదిగ పల్లెల్లో ఎమ్మార్పీఎస్ జెండాలు ఎగురవేసి ఘనంగా నిర్వహించాని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లిగారి యాదగిరి, ప్రకాష్, జేరిపోతుల లక్ష్మ ణ్, చుంచు రమేష్, కొలిమి మల్లేశం, ఇస్తారిగల్లా ఎల్లం, తోగుట మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లా నూతన కార్యవర్గాన్ని 15 రోజుల్లో ఏర్పాటు చేస్తాం

మున్నూరుకాపు కార్పోరేషన్‌కు నిధులు కేటాయించాలి

ఆసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంగళారపు లక్ష్మ ణ్

**ప్రజాపక్షం/సిద్దిపేట :** సిద్దిపేట మున్నూరు కాపు గ్రామ, మండల, జిల్లా కమిటీలను రాష్ట్ర సంఘానికి అనుసంధానం చేస్తూ మున్నూరుకాపు సమాజాన్ని ఏకతాటిపై తీసుకొస్తున్నట్లు ఆసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంగళారపు లక్ష్మ ణ్ అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కో–ఆర్టీనేటర్లు, మండల అధ్యక్షుల సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగాహాజరై మాట్లాడారు. సర్దార్ పుట్టం పురుషోత్తం అధ్యక్షతన రాష్ట్ర స్థాయిలో అన్ని జిల్లాల్లో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కమిటీలను పునరుద్దరిస్తున్నట్లు స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లాలో అత్యధిక సంఖ్యలో మున్నూరుకాపులు ఉన్నారని అందరిని కలుపుకొని పదిహేనురోజుల్లో సిద్దిపేట జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం మున్నూరుకాపులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. జనా భా లెక్కల్లో మున్నూరుకాపులను అతి తక్కువగా చూపించటం ఇందుకు నిదర్శనం అన్నారు. మున్నూరుకా పు కార్పోరేషన్ చైర్మన్ నియమించకపోతే సరిపోదని వెంటనే తగిన నిధులను కేటాయించాలని డిమాండ్ చే శారు. గ్రామీణ ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు చేయకపోవటం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రతి కె.వై.సి సెంటర్‌ల ప్లాట్‌ఫాం ఏర్పాటు చేసి షెడ్లు నిర్మిసే ధాన్యం తడువకుండ ఉంటుందన్నారు. సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు నీలం యాదగిరి, సలహా మండలి సభ్యులు నాయకం తిరుపతి మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తున్నందున అన్నిరకాల విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు భూషెట్టి భూమయ్య, పూల బాలయ్య, నాయకం సత్యనారాయణ, రవీందర్. ఆకుల బాలయ్య, వెంకటేశ్, ఆకుల కిష్టయ్య, చంది సత్యనారాయణ, గుర్రప్ప రాజులు, మధు పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చేయి చేయి కలుపుదాం... పరిశుభ్ర గ్రామంగా తీర్చిదిద్దుదాం...

**ప్రజాపక్షం/కమలాపూర్ :** కలిసికట్టుగా కదులుదాం ఊరును పరిశుభ్రంగా ఉంచుకుందాం జన్మనిచ్చిన ఊరుకోసం.... ఒక్కరోజు శ్రమదానం చేసి పరిశుభ్రమైన గ్రామంగా తీర్చిదిద్దుదామని హన్మకొండ జిల్లా కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతి సర్పంచ్ పబ్బు సతీష్ పిలుపునిచ్చారు. బాగు కోసం, మనందరి ఆరోగ్యం కోసం మీ విలువైన సమయంలో కేవలం ఒక్క రోజును కేటాయించాలని కమలాపూర్ యువతి, యువకులకు గ్రామ ప్రముఖులకు గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్ విజ్ఞప్తి చేశారు. గ్రామ పారిశుద్ధ్య పరిరక్షణ స్వచ్ఛ కమలాపూర్ లక్ష్యంగా కమలాపూర్ ను తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంతో ఊరి కోసం ఒక్కరోజు (శ్రమదానం) కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్ పదవ తరగతి బ్యాచ్‌మెంట్స్, బాల్య మిత్రులు సహ వార్డు సభ్యులు, పారిశుద్ధ్య సిబ్బంది, గ్రామస్థులతో కలిసి శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. డ్రైనేజీలు, రోడ్డు శుభ్రం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... పెద్ద గ్రామం తక్కువ పారిశుద్ధ్య సిబ్బంది ఉండడంతో పారిశుద్ధ్య పరిరక్షణ సవాలుగా మారింది. గ్రామంలో పారిశుద్ధ్య పరిరక్షణ సవాలుగా మారింది. గ్రామంలో పారిశుద్ధ్య పరిరక్షణలో గ్రామస్థులను భాగస్వాములను చేయాలని ఉద్దేశ్యంతో ఊరి కోసం ఒక్కరోజు శ్రమదానం కార్యక్రమం ప్రారంభించామని, గ్రామ పంచాయతి పిలుపు మేరకు కమలాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో 1994–95 విద్య సంవత్సరంలో 10వ తరగంతి చదివిన విద్యార్థులు 2వ వార్డులో శ్రమదానం నిర్వహించారన్నారు. ఒక్కరోజు గ్రామంలోఓ శ్రమదానం నిర్వహించి గ్రామస్థులను పారిశుద్ధ్య పరిరక్షణ వైపు చైతన్యవంతులు చేసేలా కార్యచరణ రూపొందించినట్లు



సర్పంచ్ తెలిపారు. మురుగు కాలువల శుభ్రత, చెత్తాచెదారం తొలగింపు, మొక్కల సంరక్షణ ముఖ్య ఉద్దేశ్యంగా ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. గ్రామాభివృద్ధిని కాంక్షించే ప్రతి యువతి, యువకుడు గ్రామస్థులు వారంలో ఒక రోఓజు మన ఊరి కోసం శ్రమిద్దాం... రండి... మాతో కలిసి చేతులు కలపండి... మన గ్రామాన్ని ఆదర్శ గ్రామంలా మార్చుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా బుడిగే సతీష్‌గౌడ్



**ప్రజాపక్షం/గూడూరు:** ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు తంగళ్లపల్లి వెంకన్న కుటుంబానికి కాంగ్రెస్ నాయకలు అండగా నిలిచారు. కుటుంబ పెద్దను కోల్పోయి విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి దైర్యం చెప్పారు. ఎక్కడ ఎవరికైన ఆపద వచ్చినా పార్టీలు వర్గాలకు అతీతంగా సహాయం అందిస్తూ మానవత్వానికి చాటుకుంటున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగె సతీష్‌గౌడ్ మరోసారి తన మంచి మనసును నిరూపించుకున్నారు. వెంకన్న కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకలు అధ్యక్షులు చిట్టె వెంకన్న జమ్ముల హెమలతరెడ్డి ఉపసర్పంచ్ చంటి స్వామి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ బీరం శ్రీపాల్‌రెడ్డి అర్రెం వీరస్వామి మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో నాయకలు రాసమల్ల యాకయ్య శ్రీనువాస్ రాములు శ్రీనువాస్ సునీల్ వెంకన్న చాంద్‌పాషా శ్రీను కృష్ణ రాజేష్ జోగయ్య తదితరులు పాల్గోన్నారు.

## శాంతి భద్రత పరిరక్షణకు సహకరించాలి



**ప్రజాపక్షం/తొర్రూరు :** శాంతి భద్రత పరిరక్షణకు గ్రామ సర్పంచ్‌లు సహకరించాలని తొర్రూరు ఎస్ఐ తోట మహేందర్‌రెడ్డి అన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ తోట మహేందర్‌రెడ్డి, అదనపు ఎస్ఐ షేక్ ఖాదర్ పాషాలను గిరిజన సర్పంచ్‌లు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతలను కాపాడేందుకు ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో ఎలాంటి అ వాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించే విధంగా చూడాలన్నారు. ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ సర్పంచ్‌లు బానోతు బిక్షపతినాయక్, బానోతు శ్రీను నాయక్, బానోతు విద్యాసాగర్, జాటోతు గంగా నరేశ్, ధరావత్ విజయ లింబ, విజయ రవి, స్వరూప నరేందర్ పాల్గొన్నారు.

## వేటగాళ్ల విద్యుత్ ఉచ్చుకు బర్రె బలి!

గుంజేడు ముసలమ్మ గుడి సమీప అడవుల్లో దారుణం

బిజ్జ వెంకన్నకు చెందిన బర్రె విద్యుత్ ఉచ్చులో పడి మృతి




**ప్రజాపక్షం/కొత్తగూడ/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా కొత్తగూ డ మండలంలోని గుంజేడు ముసలమ్మ దేవస్థాన పరిసర అడవుల్లో వేటగాళ్ల ఆగడాలు మితిమీరాయి. అడవి జంతువులు కోసం కొందరు కిరాతకులు అమర్చిన విద్యుత్ ఉచ్చులో పడి స్థానిక రైతు బిజ్జ వెంకన్నకు యెందిన బర్రె ప్రాణాలు కోల్పోయింది. విషయం బయటపడుతుందనే భయం తో చనిపోయిన బర్రెను వేటగాళ్లు గుట్టుచప్పుడు కాకుండా పోదల్లో దాచి పెట్టారు. అయితే తునికి ఆకు సేకరణ కోసం అడవిలోకి వెళ్లిన కూలీలకు ఈ బర్రె కళేబరం కనిపించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. లైవ్ కరెంట్ తీటలను గమనించిన కూలీలు అప్రమత్తం కావడంతో తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ మధ్యే ఇక్కడ కనుజును వేటిడి మటన్ తరలిస్తూ ఇండియన్ బ్యాంక్ వద్ద కనుజు వెనక భాగం తొంటి భాగం పడేసిన ఘటన మరవకముందే మళ్లీ ఈ దారుణం జరగడం స్థానికులను భయాందోళనకు గురిచేస్తోంది. అధికారలు తక్షణమే స్పందించి వేటగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కొత్తగూడ మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

